విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి:1, సంచిక:171 | volume: 1, Issue:171 | సోమవారం 19 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

# ఏదులాపురంలో రూ. 362 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- మున్నేరు-పాలేరు లింక్ కాలువ, ఇంజినీరింగ్ కళాశాల పనులు ప్రారంభం...
- నర్సింగ్ విద్యార్థులకు జపనీస్, జర్మన్ భాషల బోధనపై సీఎం ప్రకటన...
- రేషన్ కార్డులు, భద్రాచలం ఆలయ అభివృద్ధిపై కీలక హామీలు...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

**ఖమ్మం, జనవరి 18 :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో దాదాపు రూ. 362 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్నేరు నుంచి పాలేరు లింక్ కాలువ పనులు, ఏదులాపురంలోని ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచిలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మద్దులపల్లిలో నూతన మార్కెట్ యార్డు, నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఏదులాపురం నర్సింగ్ కళాశాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని, నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జపాన్, జర్మనీ వంటి దేశాల్లో నర్సింగ్ విద్యార్థులకు అత్యధిక అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. భాష ఒక్కటే అడ్డంకిగా మారుతున్న నేపథ్యంలో, జపనీస్, జర్మన్ భాషలను ఇక్కడి నర్సింగ్ విద్యార్థులకు బోధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. ఇప్పటికే అవసరమైన ఒప్పందాలు కుదిరాయని, త్వరలోనే నర్సింగ్ కళాశాలలకు ఆయా భాషలను బోధించే ఉపాధ్యాయులను పంపిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నిరుపేదలకు సేవలందించడం ఒక బాధ్యతగా భావిస్తూ నర్సింగ్ వృత్తిలో రాణించి దేశ ప్రతిష్టను మరింత పెంచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అలాగే అయోధ్య రామమందిరాన్ని తలపించే విధంగా భద్రాచలం రామాలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించిన ఎయిర్ మార్షల్ సూరత్ సింగ్



**విశాఖపట్నం, జనవరి 18:** భారత వాయుసేన తూర్పు కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ సూరత్ సింగ్ (ఏవీఎస్ఎం, వీఎం, వీఎస్ఎం) జనవరి 18న భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు నౌకలో అమర్చిన ఆధునిక యుద్ధ వ్యవస్థలు, నావికా విమానయాన కార్యకలాపాలపై విస్తృతంగా వివరించారు. పర్యటనలో భాగంగా ఐఎన్ఎస్ విక్రాంత్‌లోని యుద్ధ సామర్థ్యం, విమానాల ఆపరేషన్ విధానం, సముద్ర యుద్ధానికి అవసరమైన సాంకేతిక సిద్ధతపై అధికారులు సమగ్ర వివరణ అందించారు. ప్రస్తుత భద్రతా పరిస్థితుల దృష్ట్యా నౌక పూర్తిస్థాయిలో ఆపరేషనల్ రెడీనెస్‌తో ఉన్నట్లు అధికారులు ఎయిర్ మార్షల్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఎయిర్ మార్షల్ సూరత్ సింగ్ మాట్లాడుతూ, త్రివిధ దళాల మధ్య సమన్వయం ఆధునిక యుద్ధాలలో అత్యంత కీలకమని అన్నారు. వాయుసేన, నౌకాదళం, భూసేన కలిసి పనిచేసే సామర్థ్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంయుక్త యుద్ధ సాధనల ద్వారా దేశ రక్షణ మరింత పటిష్టమవుతుందని స్పష్టం చేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి ఆధునిక విమాన వాహక నౌక భారత సముద్ర భద్రతకు వెన్నెముకగా నిలుస్తోందని, వాయుసేన నౌకాదళాల మధ్య సమన్వయం దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ పర్యటన స్పష్టంగా చాటిందని రక్షణ వర్గాలు పేర్కొన్నాయి.

## భారత్-జర్మనీ డిజిటల్ భాగస్వామ్యానికి కొత్త బలం




న్యూఢిల్లీ, జనవరి 18 : భారత్-జర్మనీ మధ్య డిజిటల్ సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ఎలక్ట్రానిక్స్ & ఐటీ శాఖ కార్యదర్శి ఎస్ కృష్ణన్ జనవరి 15,16 తేదీల్లో జర్మనీలో విజయవంతమైన పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా భారత్-జర్మనీ డిజిటల్ డైలాగ్ వార్షిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో జర్మనీ డిజిటల్ & రవాణా మంత్రిత్వ శాఖ రాష్ట్ర కార్యదర్శి లూయిస్ హోల్షర్తో కలిసి 2026-27 కాలానికి సంబంధించిన వర్క్ ప్లాన్‌పై సంతకాలు చేశారు. డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక సాంకేతికతలు, పరిశోధన నవోత్తేజ రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించడమే ఈ ఒప్పందం లక్ష్యంగా ఉంది. పర్యటనలో భాగంగా ఎస్ కృష్ణన్ జర్మనీలోని ప్రముఖ పరిశోధనా సంస్థ ఫ్రౌన్హోఫర్ ఐజెడ్ఎమ్ను సందర్శించారు. అలాగే గ్లోబల్ ఫౌండ్రీస్, ఇన్ఫినియాన్కు చెందిన సెమీకండక్టర్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్శనల సందర్భంగా చిప్ తయారీ, సరఫరా గొలుసు, సాంకేతిక భాగస్వామ్య అవకాశాలపై విస్తృత చర్చలు జరిగాయి. అదేవిధంగా టెక్ కంపెనీలు, థింక్ ట్యాంకులు, ప్రభుత్వ అధికారులతో రెండు రౌండ్ టేబుల్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత తయారీ, డిజిటల్ సార్వభౌమత్వం, భవిష్యత్ సాంకేతిక మార్గాలు వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. ఈ పర్యటనతో భారత్-జర్మనీ మధ్య డిజిటల్ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడనుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## మేడారంలో అమ్మవార్ల దర్శనం, జాతర ఏర్పాట్లపై సమీక్ష



- సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి...
- గద్దెల శాశ్వత నిర్మాణాలపై ఆర్అండ్‌బి అధికారులతో చర్చ...
- భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు...

**మేడారం, జనవరి 18 :** మేడారంలోని సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహా గిరిజన జాతర ఏర్పాట్లు, అమ్మవార్ల గద్దెల శాశ్వత నిర్మాణాలపై ఆర్అండ్‌బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమ్మక్క-సారలమ్మ మహా గిరిజన జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా గుర్తింపు పొందిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరను భక్తి, శ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అమ్మవార్ల గద్దెలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భద్రత, రవాణా, తాగునీరు, వైద్య సేవలు వంటి అంశాల్లో నిర్లక్ష్యం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## 2026 చివర్లో ప్రైవేట్ శాటిలైట్ రీఫ్యూయలింగ్ మిషన్



**అమరావతి, జనవరి 18 :** ప్రపంచ అంతరిక్ష సాంకేతిక రంగంలో సరికొత్త చరిత్రకు తెరలేపే దిశగా ప్రైవేట్ అంతరిక్ష సంస్థ ఆర్బిట్ఏఐడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పీఎస్ఎల్వీ-సి62 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఆయుల్‌సాట్ సాంకేతిక ప్రదర్శన శాటిలైట్ నష్టపోయినప్పటికీ, తమ రెండో మిషన్‌ను ముందుకు తీసుకెళ్లాలని సంస్థ నిర్ణయించింది. 2026 చివరి నాటికి తొలి ప్రైవేట్ శాటిలైట్-టు-శాటిలైట్ రీఫ్యూయలింగ్ ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ మిషన్‌లో రెండు శాటిలైట్‌లు కీలక పాత్ర పోషించనున్నాయి. ఒకటి లక్ష్య శాటిలైట్ కాగా, మరొకటి చేసర్ శాటిలైట్. చేసర్ శాటిలైట్ స్వయంచాలక విధానంలో లక్ష్య శాటిలైట్‌కు చేరుకొని డాకింగ్ ప్రక్రియను పూర్తి చేస్తుంది. అనంతరం అంతరిక్షంలోనే లక్ష్య శాటిలైట్‌కు ఇంధనం నింపే ప్రయోగాన్ని నిర్వహించనుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, ప్రైవేట్ సంస్థ ద్వారా ప్రపంచంలోనే తొలిసారి శాటిలైట్‌కు శాటిలైట్ రీఫ్యూయలింగ్ చేసిన ఘనతగా నిలవనుంది.

## గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వం ఫోకస్

**హైదరాబాద్, జనవరి 18:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల బలోపేతంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నగరవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో కీలక విభాగాల్లో పలువురు యువ, డైనమిక్ ఐపీఎస్ అధికారులను నియమించింది. ఈ బదిలీలపై తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆదివారం స్పందించారు. నగర పాలనను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ముఖ్యమని, అందులో భాగంగానే నగర ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారాలు కనుగొనడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు తెలిపారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీష్ రావు తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, జనవరి 18 :** ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా పిలుపునిచ్చిన వ్యాఖ్యలు రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి, హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తే శాంతిభద్రతలకు భంగం కలిగించేలా మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ముఖ్యమంత్రి స్వయంగా నేర చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజలను ఆస్తుల ధ్వంసం, భౌతిక దాడుల వైపు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ వ్యవస్థ ఎటు పోయిందని హరీష్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేరాలకు, విద్వేషాలకు పిలుపునిస్తుంటే రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతోందా అన్న అనుమానాలు ,రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసానికి పిలుపునివ్వడం రేవంత్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని హరీష్ రావు విమర్శించారు.

## హుస్నాబాద్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు




**హుస్నాబాద్, జనవరి 18 :** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం స్వర్ణకారుల సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీకి చెందిన 8, 9, 17, 18, 19 వార్డుల్లోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అదే సమయంలో మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా 3520 మంది మహిళలకు కోటి 13 లక్షల రూపాయల విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ పథకం మహిళల జీవితాల్లో భద్రత, ఆర్థిక స్థిరత్వం తీసుకురావడంలో కీలకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. మహిళల గౌరవం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డితో పాటు ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

# అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం

## ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన ప్రసాదం వితరణ

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 18, మన వార్త :**అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద



సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందనను పొందింది. ఈ కార్యక్రమానికి శాశ్వత అన్నదాన దాతలుగా పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు తమ వంతు సహకారం అందించారు. శాశ్వత అన్నదాన దాతలుగా బెల్ది రమేష్, బాచ్ నాగేష్, మంచాల రవీందర్, అయిత సత్యం, తడక వెంకటేష్, గుండా జగ్గయ్య, ఉప్పల నరేందర్, గుండవెల్లి శ్రీనివాస్, తుడుపునూరి బల్లేష్, నెతి రుపేష్, విష్వనాథ్, లక్ష్మీనారాయణ, మంచుకొండ నాగేందర్, నంగనూరి సత్యనారాయణ, ప్రొడుటూరి శంకర్, అంజయ్య, బచ్చు ప్రశాంత్, శ్రీనివాస్, నాగేందర్, నాగేశ్వర్, ఉప్పల లక్ష్మణ్, కొమరవెల్లి రాజు, చిరుత సత్యనారాయణ, రెడ్డిశెట్టి వెంకటేష్, రాజేందర్, మంచాల ప్రభాకర్, కాముని సంతోష్, దొమకొండ శ్రీనివాస్, దొమకొండ రామచందర్, బేతి మంచుకాటి నాగేశ్వర్, అమర బాలేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. సమాజ హితార్థంగా ముందుకు వచ్చి సేవ చేస్తున్న దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మౌని అమావాస్య సందర్భాన్ని పురస్కరించుకుని మౌనంగా గడపడం, పూర్వీకులను పూజించడం, దానధర్మాలు చేయడం వంటి వాటికి విశేష ప్రాముఖ్యత ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు పేర్కొన్నారు

# టిఆర్టిఎఫ్ కార్యవర్గ ఎన్నిక

**-టిఆర్టిఎఫ్ బోయిన్పల్లి మండల అధ్యక్షునిగా సిరిపురం రవీందర్...**
**-పిఆర్సిని వెంటనే ప్రకటించాలి...**
**-లిటిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్....**

**వేములవాడ జనవరి 18 ( మన వార్త )** ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) బోయినపల్లి మండల శాఖ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోయినపల్లి పాఠశాల





ఆవరణ లో మధ్యాహ్నం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశానికి సభ అధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వ్యవహరించినారు. ఇట్టి సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై పలువురు వక్తలు ప్రసంగించడం జరిగినది. తదనంతరం బోయిన్పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్ వ్యవహరించారు. నూతన కార్యవర్గం. టిఆర్టిఎఫ్ బోయిన్పల్లి మండల అధ్యక్షులుగా సిరిపురం రవీందర్ (మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ కోరెం) ను మండల ప్రధాన కార్యదర్శి గా చిలకపాటి రాజశేఖర్ (హిందీ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ కోరెం) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా యాస ప్రణయ్, కొక్కుల మల్లీశ్వరి జిల్లాకార్యదర్శి గా సి హెచ్ మాధవి లత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం ఎన్నికైన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిరిపురం రవీందర్,చిలకపాటి రాజశేఖర్ లు మాట్లాడుతూ... తమను మండల అధ్యక్ష ప్రధాన ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని, తమ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...పిఆర్సి గడువు పూర్తయి రెండున్నర సంవత్సరములు గడిచినను రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని 60% ఫిట్మెంట్తో పి ఆర్ సి నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క డి ఏ ను మాత్రమే విడుదల చేయడం జరిగిందన్నారు. అలా కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావలసిన పెండింగ్లో ఉన్న అన్ని డిఏలు , సరెండర్ లీవుల బిల్లులు, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, ఫైనల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, సిరిపురం రవీందర్, చిలకపాటి రాజశేఖర్, యాస ప్రణయ్, కొక్కుల మల్లీశ్వరి, గాజెంగి విష్ణు, కోల వినయ్ కుమార్, , మామిడాల రమేష్, పులి ప్రవీణ్ కుమార్, పేరుక వెంకటేశ్వరరావు, లక్కే లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం మోతుకులకుంట చెరువుల్లో గుర్రపు డెక్క వ్యాప్తి దోమల బెడదతో ప్రజలు అల్లాడిపోతున్న పరిస్థితి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 18 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని



మోతుకులకుంట, కొత్త చెరువు,చిన్న రాయుని చెరువులు ప్రస్తుతం పూర్తిగా గుర్రపు డెక్క (వాటర్ హైసింత్)తో నిండిపోయి, దోమల పెంపక కేంద్రాలుగా మారాయి. చెరువులపై పూర్తిస్థాయిలో గుర్రపు డెక్క వ్యాప్తి చెందడంతో నీటి ప్రవాహం నిలిచిపోయి, మురుగు నీరు పేరుకుపోయి ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతోంది. ప్రత్యేకంగా సాయంత్రం తర్వాత నుంచి రాత్రి వరకు దోమల దాడులతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు జ్వరాలు, వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల భయంతో బతకాల్సిన పరిస్థితి నెలకొంది. దోమల కాట్లతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి తీవ్ర పరిస్థితి నెలకొన్నా సంబంధిత మున్సిపల్, జిహెచ్ఎంసి, ఆరోగ్య శాఖ అధికారులు పూర్తిగా కళ్లుమూసుకుని ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువుల సంరక్షణ, గుర్రపు డెక్క తొలగింపు వంటి శాశ్వత చర్యలు చేపట్టడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా సమస్యపై స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం చెరువుల అభివృద్ధి, ప్రజారోగ్యం అంటూ హామీలు ఇచ్చిన నాయకులు, ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరమని స్థానికులు అంటున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో అంటువ్యాధులు విస్తృతంగా వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కొత్తచెరువు, మోతుకులకుంట, చిన్న రాయుని చెరువులలోని గుర్రపు డెక్కను యుద్ధప్రాతిపదికన తొలగించి, ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే చెరువుల పరిరక్షణకు శాశ్వత ప్రణాళిక అమలు చేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని, సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# నూతన సర్పంచ్,వార్డు మెంబర్ నీ ఘనంగా సన్మానించిన

## గుగ్గిళ్ల సుతారి సంఘం

**బెజ్జంకి, జనవరి18(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలోని సుతారి సంక్షేమ కార్మిక సంఘం



ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్యను,వార్డు సభ్యులు కొంకటి సంపత్ కీ సుతారి సంఘం ఆధ్వర్యంలో ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుతారి సంక్షేమ సంఘం అధ్యక్షులు సోము శంకరయ్య,ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్,కార్యదర్శి గుగ్గిళ్ల రాజేష్, సంఘ సభ్యులు కొత్తూరి రంగయ్య,తిప్పరవేణి పోచయ్య,ర్యాకం సారయ్య,కొంకటి లక్ష్మణ్,గుగ్గిళ్ల లక్ష్మణ్,బోయిని మోహన్,కొంకటి నర్సయ్య,బోయిని రాజయ్య,సోము లింగయ్య,లింగాల నారాయణ,మంకాళి బాబు,చిట్టెల మల్లేష్, చిట్టెల శంకర్,చిట్టెల బాబు,లింగాల బాబు,సూర సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం డివిజన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 18 మన వార్త :**వెంకటాపురం డివిజన్‌కు చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందింది. వెంకటాపురం డివిజన్‌కు చెందిన ఆదిలక్ష్మికి 60,000, రామ్ మోహన్ రావుకు 15,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పాల్గొని, బాధితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేకి,కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం కొనసాగుతుందని అన్నారు. కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, వెంకటాపురం డివిజన్ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబాలకు కొంత ఊరట లభించిందని స్థానికులు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



**శంకరపట్నం:జనవరి18(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ను ఎల్ఎండిలోని ప్రజాభవన్ లో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,,మూడు రోజులపాటు జరిగే సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు నిర్వాహకులు కల్పించినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వనదేవతల అనుగ్రహం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం సమ్మక్క సారక్క జాతర చైర్మన్ గుర్రం స్వామి గౌడ్,టెంపుల్ కార్యనిర్వహణ అధికారి మారుతీరావు,శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,ధర్మకర్తలు గొడిశాల శ్రీనివాస్,గుర్రం బుచ్చయ్య,గుర్రం శ్రీనివాస్,జనగాం శ్రీనివాస్,బొజ్జ కోటి,మేకల కోటి,మహమ్మద్ షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# జోగాపూర్ లో ఘనంగా దుబ్బ రాజన్న జాతర

**-సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి నాగం కుమార్...**

**చందుర్తి, జనవరి 18, మన వార్త.**చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మాఘ మాసం సందర్భంగా సీతారామచంద్రస్వామి



ఆలయ ఆవరణలో దుబ్బ రాజన్న జాతర ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమారు పాల్గొని ఆలయంలోని సీతారామచంద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరము మాఘమాసం సందర్భంగా గ్రామంలో జరిగే ఈ జాతర ఉత్సవానికి మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారని కోరిన కోరికలను తీర్చే కొండంత దేవుడు సీతారామచంద్ర స్వామి అని స్వామి వారి కృపా కటాక్షములు మండల ప్రజలపై ఉండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సహజాన్ సమీర్, బొజ్జ మల్లేశం, దూది మనిషా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచి గంట మల్లేశం నాయకులు నాగం గణేష్, సంతపురి బాలు, పట్టిమల రవి, గదరాశి రాజు,పవన్ గౌడ్ మద్దిరాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టిఆర్పిపార్టీ సిద్ధం



**-మున్సిపల్ ఎన్నికల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు పార్టీ బీ-పామ్ అందజేస్తాం...**
**-తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్...**

**పెబ్బేరు.జనవరి18 (మనవార్త ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి తమ పార్టీ సిద్ధమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటనలో మాట్లాడుతూ... తెలంగాణ రాజ్యాధికార(టీఆర్పి) పార్టీ వ్యవస్థాపక అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థులు వనపర్తి,పెబ్బేరు, కొత్తకోట,ఆత్మకూర్,అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నారని అన్నారు. గ్రామస్థాయి మండల స్థాయిలో పార్టీన్ని బలోపేతం చేసే దిశగా,మున్సిపల్ ఎన్నికల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు టిఆర్పి పార్టీ నుంచి బీ-పామ్ అందచేస్తామని సూచించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ప్రశ్నించే గొంతుక,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్న అన్ని అన్నారు. సామాజిక న్యాయం కోసం,బహుజన రాజ్యం లక్ష్యం కోసం సాగుతున్న తీన్మార్ మల్లన్న పోరాటానికి,బీసీ ప్రజల రాజ్యం స్థాపన కోసం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీల హక్కుల కోసం పుట్టిన పార్టీ అని,మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ప్రజలు ఆలోచించి టిఆర్పి పార్టీకి పట్టం కట్టాలని కోరారు.

# అయ్యప్పస్వామి సన్నిధిలో అన్నప్రసాద వితరణ



**మల్యాల, జనవరి 18(మన వార్త ప్రతినిధి)**అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మల్యాల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకొని స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి హారతి, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గుండేటి మోహన్, బండారి అశోక్, లక్ష్మీనారాయణ, గంగాధర్, ముఖేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే....

**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

**చేగుంట జనవరి 18 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం కర్నాల్ పల్లి శ్రీ రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయ 26వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఆలయ వార్షికోత్సవ



ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు, ఈ ఉత్సవాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి స్థానిక సర్పంచ్ దుర్గా రాములు గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, ఉప సర్పంచ్ శివ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయ పూజారి తీర్థ ప్రసాదలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ప్రతి సంవత్సరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని ప్రతి సంవత్సరం కూడా భక్తుల రద్దీ పెరుగుతుందని అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి, సర్పంచ్ దుర్గా రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, డిష్ రాజు, ఆలీ, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**-మల్కాజిగిరి మండలంలో పోస్టర్ ఆవిష్కరణ...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 18 మన వార్త :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం



(ఐద్వా) 14వ జాతీయ మహాసభలు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఐద్వా నాయకులు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా ఈనెల 25వ తేదీన బాగ్లింగంపల్లి సుందరయ్య పార్క్ నుంచి బసభవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనుండగా, అనంతరం బసభవన్‌లో పెద్ద ఎత్తున బహిరంగ సభ జరగనుంది. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ మల్కాజిగిరి మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మంగ మాట్లాడుతూ మహిళల హక్కుల రక్షణ, సంక్షేమం, భద్రత, గౌరవం కోసం ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. పసిపిల్లల నుంచి వృద్ధ మహిళల వరకు మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, అత్యాచారాలు, వేధింపులపై రాజీలేని పోరాటం నిర్వహించిందని పేర్కొన్నారు. రాబోయే జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి బస్తీ బస్తీలో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున మహిళలను సమీకరిస్తున్నామని తెలిపారు. మహిళల సమస్యలపై సమగ్ర చర్చ జరిపి, ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ మహాసభల లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి. లలిత, ఎస్. దీప, ఎన్. పద్మ, పి. సత్యవతి, ఎస్. రాజ్యలక్ష్మి, ఎన్. నజీమా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ ఏనుగు జెండా ఎగురవేయాలి

**-మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్న బీఎస్పీ...**

**-బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్...**

**మంచిర్యాల, జనవరి 18 (మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ ఏనుగు జెండా



ఎగురవేయాలని, మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని బెల్లంపల్లి, క్యాతన్ పల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట మున్సిపాలిటీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అణచివేయబడ్డ వర్గాల అభివృద్ధి, అధికారాన్ని అందించడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజన వాదులకు బహుజన్ సమాజ్ పార్టీ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, బహుజన వాదులందరూ మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ ఏనుగు జెండా ఎగిరేయాలన్నారు. ప్రజా సేవ చేయాలనే సంకల్పం ఉన్న బహుజన వాదులందరూ బీఎస్పీ ఏనుగు గుర్తుపై పోటీ చేయాలని తెలిపారు.

# నేడు ప్రజావాణి రద్దు...



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 18 (మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికలు-2026 పనులు, పలువురు రాష్ట్ర మంత్రుల పర్యటన దృష్ట్యా నేడు జనవరి 19వ తేదీ సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# సింగరాయ జాతరలో అపశ్రుతి



**కోహెడ,జనవరి 18 ( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందినబొందిలి శివసాయి(15) జాతరలో స్నానంచేస్తుండగా అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో నీటిలోపడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులువెంటనే అంబులెన్స్లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. మార్గమధ్య లోనే మృతి చెందినట్లువైద్యులు ధృవీకరించారు. కళ్లముందే కుమారుడి ప్రాణాలు కోల్పోవడంతో తల్లి సోనీ, తండ్రి నర్సింగ్ కన్నీరుమున్నీరవుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రామాయంపేట చైర్మన్ పీఠం 'జనరల్ మహిళ'కే..

**-ఖరారైన మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు కలెక్టరేట్ లో డ్రా తీసిన అధికారులు....**


**-ఆశావహుల్లో మొదలైన ఉత్కంఠ......**

**రామాయంపేట జనవరి 18 ( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మున్సిపాలిటీలో రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఎప్పుడెప్పుడా




అని ఎదురుచూస్తున్న చైర్మన్ పీఠం రిజర్వేషన్ కూడా ఖరారైంది. మెదక్ జిల్లా కలెక్టరేట్లో శనివారం అధికారులు నిర్వహించిన 'డ్రా' పద్ధతిలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇందులో అత్యంత కీలకమైన రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పదవిని ఈసారి లిలి'జనరల్ మహిళ'లిలికు కేటాయించారు. దీంతో చైర్మన్ రేసులో ఉన్న పలువురు మహిళా నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. వార్డుల వారీగా వివరాలు. మొత్తం 12 వార్డులకు గాను అధికారులు రిజర్వేషన్లను ప్రకటించారు. ఖరారైన జాబితా ప్రకారం.. 1వ వార్డును జనరల్ మహిళకు కేటాయించగా, 2వ వార్డు ఎస్సీ జనరల్ అభ్యర్థికి, 3వ వార్డు ఎస్టీ జనరల్ అభ్యర్థికి దక్కాయి. ఇక 4వ వార్డు ఎస్సీ మహిళకు రిజర్వ్ కాగా, 5వ వార్డు జనరల్ మహిళకు కేటాయించారు. 6వ మరియు 7వ వార్డులు రెండూ జనరల్ (జనరల్) అభ్యర్థులకు దక్కడంతో అక్కడ పోటీ తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. అలాగే 8వ మరియు 9వ వార్డులను బీసీ జనరల్ అభ్యర్థులకు కేటాయించారు. 10వ వార్డు, 11వ వార్డులు జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. చివరిదైన 12వ వార్డు బీసీ మహిళకు దక్కింది. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా వార్డుల్లోని ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

# భద్రాచలంలో రామదాసు 393వ జయంతి- వాగ్గేయకారోత్సవాలు



**భద్రాచలం. జనవరి 18.( మన వార్త ప్రతినిధి ).** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో, ఆలయ నిర్మాత మరియు మహా రామభక్తుడైన కంచెర్ల గోపన్న (భక్త రామదాసు) 393వ జయంతి పురస్కరించుకుని, జనవరి 23 నుంచి 27 తేదీల వరకు ఐదు రోజుల పాటు వాగ్గేయకారోత్సవాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. భక్త రామదాసు జీవితాన్ని శ్రీరామ సేవకే అర్పించుకున్న ఈ మహాభక్తుడు రచించిన అనేక కీర్తనలు, రామభక్తిని ప్రబోధించే పద్యాలు ఈనాటికి ప్రజల



మనస్సులను హత్తుకుని ఉన్నాయి. తీర్థయాత్రా కేంద్రంగా ప్రసిద్ధి చెందడంలో భక్త రామదాసు యొక్క త్యాగమే ప్రధాన పాత్ర పోషించిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దామోదర్ రావు తెలియజేసారు. ఈ ఉత్సవాలను దేవస్థానం, అలివేలు మంగా సర్వయ్య చారిటబుల్ ట్రస్ట్, సామగా నలహరి కల్చరల్ ట్రస్ట్, నాదసురాగణి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంగీత కళాకారులు ఈ కార్యక్రమాలలో పాల్గొని, మధుర గీతాలతో స్వర నీరాజనాలు అర్పించనున్నారు. ఉత్సవాల ప్రత్యేకత: దేవస్థానం అధికారులు మరియు చక్ర సిమెంట్స్ అధినేత నేండ్రగంటి కృష్ణమోహన్ ఈ ఉత్సవాలకు ప్రతీ సంవత్సరం కొత్త రూపును తీసుకొస్తూ, వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ కళాకారులను ఆహ్వానించి సంగీత సౌరభాన్ని అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం 'నవరత్న ఘోష్టి' పేరిట రామదాసు రచించిన కీర్తనలను సమ్మేళనంగా ఆలపించి స్వామికి నీరాజనం సమర్పించడం ఈ ఉత్సవాల ప్రత్యేక ఆకర్షణ. కార్యక్రమ వివరాలు:జనవరి 23 (మొదటి రోజు): నగర సంకీర్తనలు, శ్రీ రామదాసు విగ్రహాభిషేకం, చిత్రకూట మండపంలో సభాప్రారంభం, నవరత్న కీర్తనల ఘోష్టి నిర్వహించబడతాయి. నేండ్రగంటి కృష్ణమోహన్, మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్‌కుమార్, రవికుమార్‌లు ప్రదర్శనలు ఇస్తారు. జనవరి 24 నుంచి 27 వరకు: ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మరియు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వివిధ ప్రముఖ సంగీత కళాకారుల చేత సంగీత కచేరీలు నిర్వహించబడనున్నాయి.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి...

**-బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నేత ఎన్టీఆర్...**

**-తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్...**

**పెబ్బేరు.జనవరి18 (మన వార్త ప్రతిని)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత



నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్పట్వారి వ్యవస్థ రద్దు, కార్మికులకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారానే అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి రాజకీయ చరిత్రలో రికార్డు సృష్టించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ఆయన రాజకీయ ప్రస్థానం సాగిందని తెలిపారు. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజులుగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నేడు నారా చంద్రబాబు నాయుడు పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటూ ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం రానుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాకిటి బాలరాజు,తిరుమలేశ్,సుబ్బయ్య శెట్టి,మురళీ గౌడ్,గోల్డ్ బాలస్వామి,బస్వరాజు గౌడ్,విష్ణువర్ధన్ గౌడ్,డాక్టర్ బాషా,నాగరాజు,నాగేంద్రం యాదవ్,మేస్త్రి నరసింహా,రామకృష్ణ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మాల జంగం మహేశ్వర సంఘం వార్షికోత్సవానికి ఘన ఏర్పాట్లు



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 18 మన వార్త :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మాల జంగం మహేశ్వర సంఘం ఆధ్వర్యంలో రాబోయే 2026 జనవరి 25న నిర్వహించనున్న 8వ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం, సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ మరియు వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సమాజానికి విశేష సేవలు అందించిన ప్రముఖులను సత్కరించే కార్యక్రమాన్ని కూడా సంఘం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ /ఎస్టి ఎస్ డి వి ఎం సి (పిఓఏ యాక్ట్) సభ్యులు దుంపాల శరణగిరి ని ఘనంగా సత్కరించి, ఈ కార్యక్రమానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. సామాజిక న్యాయానికి అంకితమైన సేవలు దుంపాల శరణగిరి సామాజిక న్యాయం, దళితుల హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఎస్సీ /ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందేలా చట్టపరమైన అవగాహన కల్పించడం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం వంటి సేవలు ప్రశంసనీయమని సంఘ నాయకులు తెలిపారు. వారు చేపడుతున్న సేవలు కేవలం ఒక వర్గానికే కాకుండా, సమాజమంతటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి వ్యక్తిత్వాలను సత్కరించడం ద్వారా యువతకు స్ఫూర్తి కలుగుతుందని, సామాజిక బాధ్యతపై అవగాహన పెరుగుతుందని సంఘం పేర్కొంది. కార్యక్రమ విశేషాలు జనవరి 25న జరగనున్న ఈ కార్యక్రమంలో 8వ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం,2026 సంవత్సర సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ,వార్షికోత్సవ వేడుకలు,ప్రముఖుల సత్కార కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. సంఘ నాయకుల వ్యాఖ్యలు ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన వారు సంఘ అధ్యక్షులు గౌరీ, అమర్నాథ్,రవి శేఖర్,ప్రధాన కార్యదర్శి, రాజశేఖర్,సదానంద్,శివ,ప్రసాద్ మాట్లాడుతూ, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను గౌరవించడం మాల జంగం మహేశ్వర సంఘం యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటని తెలిపారు. సమాజానికి ప్రేరణ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని, దళితులు మరియు అణగారిన వర్గాల హక్కులపై అవగాహన పెరుగుతుందని పలువురు పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమం మాల జంగం మహేశ్వర సంఘానికి మరింత గౌరవాన్ని తీసుకువస్తుందని, సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి...



**మధిర జనవరి18( మన వార్త)**తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో మధిర పట్టణంలో ఉన్న ఎన బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరిఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి మధిర నియోజవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నటనలో రాజకీయాలలో ఎదురులేని లెజెండరీగా అన్న నందమూరి తారక రామారావు గారు నిలిచారని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ఢిల్లీ రాజకీయాన్ని శాసించారని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్, ఆత్కూరు వైస్ సర్పంచ్ మీనుగు శంకర్రావు, బయ్యారం సర్పంచ్ అభ్యర్థి జిల్లా నాయకులు మార్సకట్ల స్వర్ణాకర్, చిలువేరు సాంబశివరావు, సీనియర్ నాయకులు బడిశ అర్జునరావు, మండల ఉపాధ్యక్షులు జడ కృష్ణ యలమర్తి వీరబ్రహ్మాం, అమరవాది నరసింహారెడ్డి, యువ కార్యకర్తలు గోపి, సైదులు, విజయ్, చంద్రశేఖర్, గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పెబ్బేరు యువకుడి ప్రతిభ..

**–తెలంగాణ నుంచి “స్పెషల్ ఫోర్స్ గరుడ్ కమాండో ట్రైనింగ్“ కు ఎంపికైన ఏకైక యువకుడు...**

**పెబ్బేరు.జనవరి18 (మన వార్తప్రతినిధి)**భారత దేశ రక్షణకు అత్యంత కీలక మూల స్థంభాలైన




త్రివిధ దళాల్లో ఒకటైన “ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పని చేస్తున్న పెబ్బేరు మున్సిపాలిటీలోని కిష్టారెడ్డి పేటకు చెందిన ఆర్.సూర్య ప్రకాష్ తన విధులు చురుకుధనంతో నిర్వహిస్తుండగా పై అధికారులు తన ప్రతిభను గుర్తించి “స్పెషల్ ఫోర్స్ గరుడ్ కమాండో ట్రైనింగ్“ కు తెలంగాణ నుంచి తనను ఎంపిక చేయగా, తాను “ఆగ్రా అడవుల్లో“ సంవత్సర కాలంగా అత్యంత కఠోరమైన శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆధ్వర్యంలో డిల్లీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ కు తమ తల్లిదండ్రులను ఆహ్వానించడంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులతో తన అనుభవాలను ఆనందంతో వ్యక్తం చేయడం జరిగింది. ఇటువంటి ఆనంద దాయకం తమ తల్లిదండ్రులకే కాదు, తాను దేశ సేవ చేయడంలో కీలక బాధ్యతలు చేపట్టినందుకు పెబ్బేరు మున్సిపాలిటీకి గర్వకారణమే కాక నేటి తరం తల్లిదండ్రుల వారి బిడ్డలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూర్య ప్రకాష్ ఆకాంక్షించారు.

## అనంతారంలో నూతన సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం..



**ఇల్లంతకుంట,జనవరి 18 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో భవన నిర్మాణ సంఘ సభ్యులు,కుమ్మర వేణి శ్రీను అధ్యక్షుని ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,ఉప సర్పంచ్ కదం జయంత్‌లను ఆదివారం శాలువలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కలిసి పనిచేస్తూ ప్రజల ఆశలు నెరవేర్చాలని సంఘ సభ్యులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. నూతన ప్రజాప్రతినిధులు గ్రామ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలి...

**–భగత్‌సింగ్ యూత్‌కు క్రీడా సామగ్రి అందజేసిన అనంతారం సర్పంచ్..**

**ఇల్లంతకుంట,జనవరి 18 (మన వార్త ప్రతినిధి);**గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే



ఉద్దేశంతో ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో భగత్‌సింగ్ యూత్ సభ్యులకు సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం క్రీడా ఉపయోగాల కోసం సెటిల్ బ్యాట్స్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలపై ఆసక్తి పెరిగితే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని,ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ కూడా అలవడుతుందని తెలిపారు. గ్రామంలో యువత క్రీడల రంగంలో ముందుకు సాగేందుకు అవసరమైన సహాయ సహకారాలు తన వంతుగా ఎల్లవేళలా అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్ సభ్యులు సుధీర్,పవన్,మనోజ్,అక్షయ్,వరుణ్,అభిషేక్,విష్ణు,అల్తాఫ్,సుఖియాన్,షారుక్,దీపక్,అభినయ్,సుమాన్,అఖిల్,నిఖిల్,మణిదీప్,భాను తేజ,బిట్టు,అశ్విత్,విన్ను తదితరులు పాల్గొన్నారు.

## రేపాకలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ..



**ఇల్లంతకుంట,జనవరి 18 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో,కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ డాక్టర్ సిరవేణి తిరుపతి నేతృత్వంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో సుమారు 300 మంది గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ చెకప్,రక్త పరీక్షలు,షుగర్ పరీక్ష,సీబీసీ,ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి,అనంతరం రూ.75 వేల విలువైన ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని రేపాక గ్రామానికి చెందిన 300 మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డాక్టర్ సిరవేణి తిరుపతి,డాక్టర్ ద్యావ రాంరెడ్డితో పాటు సుప్రీం హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్,వార్డ్ సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు గూడ బాబు, సంకటి రాజు యాదవ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహించాలి



**–నాలుగు లేబర్ కోట్లు రద్దు చేసే వరకు పోరాడుతాం...**

**–సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్...**

**బెజ్జంకి,జనవరి 18( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు ఆదివారం రోజున బెజ్జకి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యతిరేకంగా జీపు జాత బెజ్జంకి చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో కార్మికుల రైతాంగానికి చేసింది ఏమీ లేకపోగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో కోరలు లేని నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కార్మిక వర్గాన్ని సంపద సృష్టించే వాళ్ళని శ్రమదోపిడికి గురిచేసేందుకు వీలుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను తీసుకొచ్చిందని 150 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని రద్దుచేసి పని ప్రదేశాల్లో 12 గంటలు పరిచేయాలని చేసిన పనికి శ్రమకి తగ్గ ఫలితం ఇవ్వకుండా రోజు కూలి 176 రూపాయలు మాత్రమే చెల్లిస్తామంటూ చట్టంలో మార్పు చేశారు నెలకు 4756 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని చెప్పడం అంటే కార్మిక వర్గాన్ని పస్తుల నుంచి తప్ప మరొకటి కాదన్నారు పర్మనెంట్ పనికి పర్మెంటు వర్కర్ విధానం తొలగించి దాని స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం తీసుకొచ్చారు దీని ఫలితంగా ఒక కార్మికుడు ఒక సంస్థలో ఒక సంవత్సరం లేదా యజమాని దయా దక్షిణాల మీద మాత్రమే పని చేయాలని ఇచ్చిన వేతనం తీసుకోవాలన్నట్టుగా బానిస వ్యవస్థ విధానాల్ని అమలు చేయడానికి లేబర్ కోర్టులో మార్పులు చేశారన్నారు అలాగే కనీస భద్రత లేకుండా ఈఎస్ఐపిఎఫ్ బోనస్ రిటైర్మెంట్ బెనిఫిట్ లాంటి సౌకర్యాలు కల్పించే వీలు లేకుండా ఈ కోడులో మార్పులు చేశారని వీటి మూలంగా నూతన విత్తనా సవరణ బిల్లు నూతన విద్యుత్ బిల్లుల వల్ల రైతన్న తీరని అన్యాయం జరుగుతుందని విద్యుత్తు సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల తోటి రైతాంగాన్ని దోచుకునే విధంగా చట్టంలో మార్పు చేశారన్నారు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నేరుగారిచే పద్ధతిలో వి బి జి రాంజీ స్కీమును తీసుకొచ్చారని చట్టం మార్పు వేయడం వల్ల గ్యారెంటీ లేకుండా పోతుందని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి వందరోజులకు పని కల్పించాల్సింది పోయి నేడు ప్రభుత్వం స్కీం వల్ల పని కల్పించినా కల్పించకపోయిన అడిగే అవకాశం లేకుండా చేశారు దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు ఇలాంటి విధానాలను కార్మికులు రైతాంగం వ్యవసాయ కూలీలు ఐక్యమై కేంద్ర ప్రభుత్వ విధానంపై ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్, సిఐటియు మండల నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయికృష్ణ, బోనగిరి లింగం,గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ హమాలీ సంఘం బండి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం కాదు మధిర ప్రజల కోసం పని చేయండి

**మధిర జనవరి18( మన వార్త):**సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడెపుడి భవన్ నందు పాపినేని రామ నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మధిర పట్టణ ప్రాంత ప్రజలంతా




తీవ్రమైన ఇబ్బందులతో సతమతమవుతుంటే పరిష్కరించాల్సిన అధికార పార్టీ నాయకులు పట్టనట్లుండి నేడు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలపై ఎక్కడి లేని ప్రేమను పలకబోస్తూ హడావిడి చేయడం మరలా ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలను గాలికి వదిలేయడం పరిపాటిగా మారిందని అన్నారు. నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఇంతకాలం సమయం ఎందుకు పట్టిందో సరైన సమాధానం భట్టి విక్రమార్క చెప్పగలరా? అని పట్టణంలో సందు గొందులలో ధ్వంసమైన రోడ్లకు నేడు తాత్కాలికంగా చేసిన మరమ్మత్తులను ఇంతకాలం వరకు ఎందుకు చేయలేదు చెప్పగలరా? ఎన్నికల ముందు మధిర పట్టణంలో మీరు ఇచ్చిన హామీలు రైతుల సాదా బైనామాలు, కూలీలకు వంద రోజుల పని, మధిర పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ,కొత్త పెన్షన్లు ,మహిళలకు నెలకు 2500వే, విలేకరులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇతర సదుపాయాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అన్ని నీటి మీద రాసిన రాతల మాయమైపోయాయి. నేడు మళ్లీ మధిర మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రజలను ప్రసన్నం చేసుకోవడం కొరకు ఇచ్చిన హామీలను మరిపించే విధంగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టడం ఎన్నికలు అయిపోయిన వెంటనే పనులను అటక ఎక్కించడం ప్రజలు తమ అనుభవం ద్వారా గుర్తించారు. కాబట్టి పదేపదే ఉచిత హామీలను ప్రజలు నమ్మరని గమనించిన అధికార పార్టీ నాయకులు ఆగ మేఘాల మీద సిపిఎం చేసిన ఆందోళనలకు స్పందించి దిగిరాక తప్పలేదని అన్నారు. మధిర పట్టణంలో ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని దశల వారి ఆందోళనలు నిర్వహించడం జరిగింది. రైతుల రుణమాఫీ చేయాలని సాదా బయినామాలు సమస్య పరిష్కరించాలని. చిల్లర వర్తకుల సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే సిపిఎం పార్టీని రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మధిర మున్సిపాలిటీ ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి మదపల్లి గోపాలరావు మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితమే 100 పడకల హాస్పిటల్ ప్రారంభం చేయడం సిపిఎం చేసిన సంతకాల సేకరణ నిరసన దీక్షలు ప్రజలతో నిర్వహించిన పాదయాత్ర కారణంగా 100 పడకల హాస్పటల్ ప్రారంభించక తప్పని రాజకీయ పరిస్థితులు ఏర్పడడం వల్ల ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సందుల్లో గొందుల్లో యుద్ధ ప్రాతిపదికన గుంటలు పూడ్చే ప్రక్రియ సిపిఎం ఆందోళన ఫలితమే అని అన్నారు. ఎంప్లాయిస్ కాలనీ ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ లు ప్రజల పడుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ స్వయంగా వచ్చి నిధులు కేటాయించి పరిష్కారానికి హామీ ఇచ్చి వెళ్లడానికి పనులు జరగడానికి సిపిఎం చేసిన పోరాటమే కారణమని అన్నారు. పట్టణంలో పలు సమస్యలపై ఆందోళన నిర్వహించి సమస్యల పరిష్కారంలో ముందుండే సిపిఎం ను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు దొండపాటి నాగేశ్వరరావు బట్టు పురుషోత్తం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి నాయకులు వత్సవాయి జానకి రాములు బంధం శ్రీనివాసరావు తెలాకుల శ్రీనివాసరావు టీఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య ఓట్ల శంకర్రావు ఇతర నాయకులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్‌లో తిప్పపూర్‌పై గొల్లపల్లి జట్టు ఘన విజయం...

**–ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్)...**

**ఇల్లంతకుంట జనవరి,18 (మన వార్త ప్రతినిధి);**సర్పంచ్ ఎన్నికల సందర్భంగా క్రీడాకారులు,యువతకు ఇచ్చిన హామీని గొల్లపల్లి




సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్) నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో తిప్పపూర్,గొల్లపల్లి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గొల్లపల్లి జట్టు ఘన విజయం సాధించింది. ఉత్సాహంగా సాగిన ఈ పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు. విజయం సాధించిన గొల్లపల్లి జట్టు సభ్యులను సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్),ఉపసర్పంచ్ ఓరుపుల లక్ష్మన్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మీసరగండ్ల అనిల్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్,కేటీఆర్ సేన అధ్యక్షులు ఓరుపుల రాములు,యువ నాయకుడు పొట్ల అనిల్ తదితరులు అభినందించారు. గ్రామీణ యువత క్రీడల్లో ముందుకు సాగేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

## కొమురవెల్లి క్షేత్రంలో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**సిద్దిపేట జిల్లా,జనవరి 18, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి జాతరను పురస్కరించుకుని, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్, ఐపీఎస్ ఆదివారం తనిఖీ చేశారు.ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ ఒగ్గు పూజారులతో మాట్లాడి,ఆలయ విశిష్టతను భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూ లైన్లు భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.క్యూ లైన్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిసిటివి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే వాహనాల రద్దీ పెరగకుండా పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు.విధుల్లో ఉన్న పోలీసులు భక్తులతో సమన్వయంతో ఉంటూ, జాతర ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ( ఎ ఆర్ ) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసిపి నర్సింలు , స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బానోతు రమేష్ , ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అన్నదానంపై అసత్య ప్రచారం-దురుద్దేశ్యానికి పోలీసు కేసు



**భద్రాచలం, జనవరి 18. (మన వార్త ప్రతినిధి).**శ్రీస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్నదాన సత్రంపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని దేవస్థానం తీవ్రంగా ఖండించింది. "మధ్యాహ్నం 2 గంటల వరకే భోజనం" అంటూ భక్తులు ఆహారం లేక వెళ్లారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని దేవస్థాన కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు.ఈ ఆరోపణలపై శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు అన్నదాన సత్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా, సీసీటీవీ ఫుటేజీల పరిశీలనలో మధ్యాహ్నం 3:30 గంటల వరకు భక్తులకు నిరంతరాయంగా పూర్తి భోజనం అందించినట్లు నిర్ధారణైంది.దుమ్ముగూడెం నివాసి చాట్ల వెంకటేశ్వర్లు అన్నదాన సత్రంపై దురుద్దేశ్యంతో అసత్య ప్రచారం చేసినట్లు తేలడంతో, దేవస్థానం ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టోకెన్ల విధానం లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాద సేవ కొనసాగుతుందని దేవస్థానం స్పష్టం చేసింది. అసత్య ప్రచారాలను ప్రజలు విశ్వసించవద్దని అధికార ప్రకటన ద్వారా దేవస్థానం ఈఓ కె దామోదర్ రావు తెలియజేసారు. ఫైల్ ఫొటోస్.

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ పేరుతో ఉన్న నకిలీ ఖాతాను ఎవరూ నమ్మవద్దు..

**-కమిషనర్ ఎన్. రష్మీ పెరుమాల్, ఐపిఎస్ పేరుతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫేస్‌బుక్‌లో ఒక నకిలీ ఖాతా...**

**-ఈ నకిలీ ఖాతా ద్వారా ప్రజలకు సందేశాలు పంపే అవకాశం ఉంది...**

**సిద్దిపేట జిల్లా,జనవరి 18, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్, ఐపిఎస్ పేరుతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫేస్‌బుక్‌లో ఒక నకిలీ ఖాతాను (ఫేక్ అకౌంట్)



సృష్టించినట్లు మా దృష్టికి వచ్చింది.ఈ నకిలీ ఖాతా ద్వారా ప్రజలకు సందేశాలు పంపే అవకాశం ఉందని భావిస్తున్నాము.ఈ సందర్భంగా ప్రజలకు మరియు సోషల్ మీడియా వినియోగదారులకు ఈ క్రింది సూచనలు జారీ చేయడమైనది.సిద్దిపేట పోలీస్ కమిషనర్ పేరుతో ఉన్న ఈ నకిలీ ఖాతాను ఎవరూ నమ్మవద్దు.అందులో వచ్చే పోస్టులు లేదా సమాచారంతో పోలీస్ శాఖకు ఎలాంటి సంబంధం లేదు.ఆ ఖాతా నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దు.అలాగే, ఆ ఖాతా నుండి ఎవరైనా మెసేజ్ చేసి డబ్బులు అడిగినా లేదా వ్యక్తిగత సమాచారం కోరినా ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించకూడదు.సైబర్ క్రైమ్ ఫిర్యాదు.ఈ నకిలీ ఖాతాపై ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగంలో రిపోర్ట్ చేయడం జరిగింది. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.ప్రజలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసపూరిత ఖాతాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నాము.ఎవరైనా ఇటువంటి అనుమానాస్పద ఖాతాలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించగలరు అని కోరడమైనది.

## ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు



**మందమర్రి, జనవరి 18 (మన వార్త ప్రతినిధి):**సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా ఖమ్మం లో నిర్వహించే పార్టీ భారీ బహిరంగ సభకు ఆదివారం సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా దుర్గ రాజ్ మాట్లాడుతూ, 1925 సంవత్సరం కాన్పూర్ లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. దున్నేవాడికే భూమి అనే నినాదంతో ఆవిర్భవించి, నిజాం నిరంకుశ పాలన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన పార్టీ సిపిఐ పార్టీ అని తెలిపారు. అధికారంలో ఉన్న లేకున్నా పేదల పక్షాన పోరాడి ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందని, 100 శతాబ్ది వేడుకలు చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి సభ్యులు ఆంటోనీ దినేష్, బండారి రాజేశం, అందుగులపేట సిపిఐ వార్డు సభ్యులు తాళ్లపల్లి వీరయ్య, రొడ్డ నరేష్, ఉప్పులేటి తిరుపతి, ఎస్కె మహబూబ్, దుర్గం రాజశేఖర్, జాడి రాజం, మేకల రాజేశం, చిల్ల పోచం, జాడి అవినాష్, అరుణ్, వేముల చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం: భాగ్యలక్ష్మి దుర్గప్రసాద్



**గజ్వేల్ జనవరి 18 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన తాజా మాజీ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గప్రసాద్ గజ్వేల్ లో వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని,గతంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ సారధ్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని,కచ్చితంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని,కాంగ్రెస్,బీజేపీ పార్టీలని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు,మేము పోటీ చేసే వార్డ్ ప్రజలు ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ గా మాకు అన్ని అవకాశాలు ఉన్నాయని బి ఆర్ ఎస్ పార్టీ పెద్దల ఆశీర్వాదం ప్రజల మద్దతు ఉందని అన్నారు

# అపద తీర్చే నాయకుడు తన్నీరు హరీష్ రావు



**సిద్దిపేట జిల్లా జనవరి 18, మన వార్త ప్రతినిధి** అపద అంటే అరక్షణం ఆలోచించకుండా అండగా నేనున్నానంటూ ముందుకొచ్చి అపద తీర్చే నాయకుడు తన్నీరు హరీష్ రావు ,క్షీరసాగర్ ఉప్పని శంకర్ ప్రమాదవశాత్ బైక్ పై నుండి పడి తలకి దెబ్బ తగిలి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాని, తెలుసుకున్న హరీష్ రావు, వెంటనే శంకర్ గురించి స్పందించి డాక్టర్లతో మాట్లాడిన నాయకుడు హరీష్ రావు అని తెలియజేశారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠం బి ఆర్ ఎస్ పార్టీదే: మర్కంటి వరలక్ష్మి కనకయ్య



**-మున్సిపల్ చైర్మన్ రేస్ లో మర్కంటి వరలక్ష్మి కనకయ్య...**

**గజ్వేల్ జనవరి 18 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠం టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేసిన తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వరలక్ష్మీ కనకయ్య మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ సారధ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ గణనీయమైన అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ బిజెపి మాటలకే పరిమితమయ్యాయి అని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని కచ్చితంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గా మాకు అందరి మద్దతు ఉందని మేము పోటీ చేసే వార్డులో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**శంకరపట్నం:జనవరి18(మనవార్త ప్రతినిధి)**ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్ అనే వ్యక్తి అనుమతి లేకుండా చల్లూరు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మొలంగూర్ శివారులోని ఎక్స్ రోడ్డు వద్ద ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులకు వాలీబాల్ కిట్లను అందించిన నూతన సర్పంచ్ లు



**ములుగు జిల్లా జనవరి18 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య సహకారంతో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రోత్సాహం క్రీడలు అనేవి జీవితానికి మార్గదర్శకాలను,ఉత్సాహాన్ని,ఉత్తేజాన్ని అందిస్తాయి ములుగు నియోజకవర్గంలోని,ములుగు మండలంలోని పలు గ్రామాలైన అంకన్నగూడెం,సర్వాపూర్ రెవెన్యూ గ్రామపంచాయితీలోని జగ్గన్నగూడెం,లాలాయిగూడెం,నా కాలనీ మరియు రాయినిగూడెం,పెగడపల్లి,పంచోత్కులపల్లి గ్రామాలలోని యువతకు తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య సహకారంతో వాలీబాల్ కిట్లను ప్రధాన చేసిన నూతన సర్పంచ్ లు క్రీడలను ప్రోత్సహిస్తూ,యువతకు చేయూతను అందిస్తే,మన ముందు తరాలకు ఊరూతను అందించిన వారము అవుతాము.కాబట్టి,యువతను తల్లిదండ్రులు కూడా ప్రతి ఒక్క దానిలో/క్రీడలలో,చదువులలో వెన్నెముకగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లు-కొట్టెం.రాజు,ఈక.కుమారస్వామి,ఈసం.సునీత,గట్టి.సింధూజ-శ్రీకాంత్,రాయినిగూడెం ఉపసర్పంచ్-ఎర్రబెల్లి.దేవేందర్ రావు,సర్వాపూర్ గ్రామకమిటీ అధ్యక్షులు-మహేందర్,రాయునిగూడెం గ్రామకమిటీ అధ్యక్షులు-కల్తీ.నవీన్ మరియు ములుగు మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.మధు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాఘమావస్య జాతర



**ముస్తాబాద్, మన వార్త జనవరి 18** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బోరబండ స్వయంభూ వెంకటేశ్వర ఆలయం దగ్గర జాతర మహోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీ నాయకులు వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మాత హారతితో భద్రాచలం భక్తి తరంగాలు దీపాల కాంతిలో గోదావరి

**-శ్రీరామసన్నిధిలో గోదావరి మాతకు హారతి...**

**భద్రాచలం, జనవరి 18. (మన వార్త ప్రతినిధి).**శ్రీసీతారామచంద్రమూర్తి సన్నిధిని ఆనుకుని ప్రవహించే పవిత్ర గోదావరి నదికి ఆదివారం రాత్రి భద్రాచలంలో ఘనంగా నది హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి తీరం భక్తిశ్రద్ధలతో,



వేద మంత్రోచ్చారణలతో, దీపకాంతులతో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐ.ఏ.ఎస్. ముఖ్య అతిథిగా హాజరై, గోదావరి మాతకు ప్రత్యేక హారతి సమర్పించారు. వేద పండితులు నిర్వహించిన నది హారతి కార్యక్రమం భక్తుల జయజయధ్వనులతో ఘనంగా కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో నదులను తల్లిగా పూజించే గొప్ప సంప్రదాయం ఉందని తెలిపారు. పురాణాల ప్రకారం గోదావరి నదిలో ప్రతిరోజూ ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని, అందుకే ఈ నది అపార మహిమలు కలిగినదిగా శాస్త్రాలు పేర్కొంటాయని అన్నారు. వేదాలలో నదుల పట్ల గల గౌరవాన్ని ప్రతిబింబించే అనేక సూక్తులు ఉన్నాయని, రామాయణ కాలంలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి ఆరాధించిన సందర్భాలు ఉన్నాయని వివరించారు. ప్రకృతి అంశాలను భగవంతుడిగా భావించి సంరక్షించుకోవడమే మన భారతీయ సంస్కృతి యొక్క ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. అనంతరం అర్చకులు గోదావరి మాతకు దీపాలతో ఘనంగా హారతి నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ నది హారతి నిర్వహించగా, రామ నామ స్మరణతో గోదావరి తీరం మార్మోగింది. నది హారతి ప్రాముఖ్యతను అర్చకులు భక్తులకు వివరించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె దామోదర రావు, తాహశీల్దారు ధనియాల వెంకటేశ్వర్లు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్, ఇతర అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొని గోదావరి మాతకు హారతి సమర్పించారు.నది హారతి సందర్భంగా గోదావరి తీరం మొత్తం దీపాల వెలుగులతో, భక్తుల ప్రార్థనలతో ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

## శంకరపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు




**శంకరపట్నం:జనవరి18(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలంలో తెదేపా తాత్కాలిక పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మోరే ప్రభాకర్ అద్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మోరే ప్రభాకర్ మట్లాడుతూ,,భారతదేశంలో పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.అనంతరం కార్మికులకు పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో నాయకులు బైరి తిరుపతి,కోమల్‌రెడ్డి,కదిరె కొమురయ్య,వీరమల్లు రాములు, దాసారపు సాగర్,షబీర్,వీరమల్లు, సమ్మయ్యతో పాటు టీడీపీ నాయకులు,ఎన్టీఆర్ అభిమానులు కార్మికులు పాల్గొన్నారు.

## తిక్కల వెంకటయ్య కు ఆర్థిక సహాయం చేసిన రాంపూర్ గ్రామ సర్పంచ్ వి.నిర్మల-శ్రీశైలం యాదవ్



**కల్వకుర్తి జనవరి 18 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని తిక్కల వెంకటయ్య గత 3 రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో కల్వకుర్తి సత్యనారాయణ హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగింది.అయితే వారు హైదరాబాద్ ప్రాగ్మా హాస్పిటల్ లో సర్జరీ చేయాలని పంపగా నిన్న తిక్కల వెంకటయ్య కి సర్జరీ కావడంజరిగింది.ఈవిషయం రాంపూర్ గ్రామ సర్పంచి వట్టెలనిర్మల-శ్రీశైలం యాదవ్ తెలుసుకొని గ్రామ బి.ఆర్. ఎస్.నాయకులతో కలిసి వారిని హాస్పిటల్లో పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి త్వరగా కోలుకునే విధంగా డాక్టర్స్ నిఅడిగితెలుసుకోవడంజరిగింది.మరియు వారి సొంతంగా ఆర్థిక అవసరాల కోసం 5000 రూపాయలు తక్షణ సాయం చేయడం జరిగింది. మరియు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న నేను ముందుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని వారి కుటుంబ సభ్యులు తిక్కల యాదమ్మ, మహేష్,శివకి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు మొక్తాల రాఘవేందర్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు. యువ నాయకులు సప్పిడి పాండు.రొయ్యల మహేష్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీదే విజయం: గోలి సంతోష్

**-2 వ వార్డు కౌన్సిలర్ బరిలో గోలి మమత సంతోష్...**

**గజ్వేల్ జనవరి 18 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా గోలి మమత సంతోష్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నాను నన్ను మీరు ఆదరించి గెలిపించుకుంటే మీకు సేవ చేయడానికి నేను అన్ని విధాలుగా మీకు సహాయ సహకారాలు రెండవ వార్డు అభివృద్ధికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ వెన్నంటే ఉండి మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు



## నేతకాని వర్గానికి సముచిత గౌరవం



**-మేడారం ట్రస్ట్ బోర్డులో ప్రాతినిధ్యంపై హర్షం...**

**ములుగు, జనవరి 18. (మన వార్త ప్రతినిధి).**ఆదివాసీల కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ల కమిటీలో నేతకాని (నైతకాని) సామాజిక వర్గానికి చోటు కల్పించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. నేతకాని వర్గానికి చెందిన జనగాం గంగలక్ష్మిని ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి సీతక్కకు సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తూ మేడారం జాతరలో సంప్రదాయబద్ధ సేవలందిస్తున్న నేతకాని వర్గానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డా. నగేష్ చేసిన విజ్ఞప్తినకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఆచారాల ప్రకారం వారు సమర్పించే 'సారె చీర'కు అధికారిక గుర్తింపు ఇవ్వాలన్న విజ్ఞప్తినీ పరిగణనలోకి తీసుకుంది.శనివారం మేడారం గ్రామంలో మంత్రి సీతక్క సమక్షంలో గంగలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డా. నగేష్ మాట్లాడుతూ, కాకతీయుల కాలం నుంచే ఆదివాసీలతో కలిసి జీవిస్తున్న నేతకాని వర్గానికి ఈ నియామకం చారిత్రక గౌరవమని, ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని అన్నారు. గంగలక్ష్మి నియామకంతో తెలంగాణ వ్యాప్తంగా నేతకాని వర్గాల్లో సంబరాలు వెల్లివిరిశాయి. కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఎండి. అఫ్సర్ పాషా, జాడి రాంబాబు తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు. 2026 మేడారం జాతరలో నేతకాని వర్గ సంప్రదాయాలకు మరింత అధికారిక గుర్తింపు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## చెంగిచెర్ల దొంగతన బాధితులకు అండగా ఏనుగు సుదర్శన్ రెడ్డి

**- నేరస్తులు తప్పక దొరుకుతారు దోచుకున్న బంగారం, వెండి, నగదు తిరిగి వస్తాయి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జనవరి 18, మనవార్త.**బోడుప్పల్ డివిజన్ చెంగిచెర్ల కనకదుర్గ నగర్, అణుశక్తి నగర్ కాలనీల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస దొంగతనాల ఘటనలు స్థానికులను ఆందోళనకు గురి చేసిన నేపథ్యంలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీ,మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి దొంగతనానికి గురైన కాలనీలను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా దొంగతన ఘటనలో బంగారం, వెండి, నగదు కోల్పోయిన బాధితులకు ధైర్యం చెబుతూ, ఇలాంటి పరిస్థితుల్లో భయపడాల్సిన అవసరం లేదని, పోలీసు శాఖ సమన్వయంతో త్వరలోనే దొంగలను పట్టుకుని దోచుకున్న ఆస్తిని తిరిగి బాధితులకు అందించేలా చర్యలు జరుగుతాయని భరోసా ఇచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ పెట్రోలింగ్ మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, అవసరమైన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల బిజెపి ఉపాధ్యక్షుడు గండిపల్లి రాజు,బీజేవైఎం అధ్యక్షులు హరీష్ యాదవ్, ఫెడరేషన్ కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, గండిపల్లి ఆశిష్ పాల్గొనడం జరిగింది.



## తోట కిష్టమ్మ భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ జనవరి 18 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం మాఘ అమావాస్య సందర్భంగా తోట కిష్టమ్మ భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం అందజేశారు ఈ సందర్భంగా కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,తోట కిష్టమ్మ భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట బిక్షపతి,మాట్లాడుతూ మాఘ అమావాస్య నాడు దానధర్మాలు చేస్తే పుణ్యం లభిస్తుందని అందులో భాగంగా తోట కిష్టమ్మ భూమలింగం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేయడం జరిగిందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య, తోట వెంకటేష్,లయన్ నాగేందర్, ఆదిమూలం నారాయణ, కైలాస ప్రశాంత్, దుబాకుంట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..



**-ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట/ హుజూరాబాద్,**ప్రభుత్వానికి ప్రజలకు మంచి చేస్తున్న ప్రతి కార్మికునికి,ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజూరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2026 కు సంబంధించిన నూతన డైరీని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తాను కట్టుబడి ఉన్నానని,దాంతో పాటు కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరికి అందేలా తాను చూసుకుంటానని ఆ బాధ్యత నాది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ రిటైర్డ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాప్ భూములను పరిరక్షించాలని

**తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ**



**-మాదిగల అభివృద్ధి కోసం పరిశ్రమలు స్థాపించాలి...**

**-రాష్ట్ర నాయకులు వీరస్వామి,రాజు...**

**జమ్మికుంట, జనవరి 18( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. లిడ్ క్యాప్ ను పునఃరుద్ధరించి భూముల పరిరక్షణ మరియు కార్పోరేషన్ ఏర్పాటు చేసి 12వేల కోట్ల బడ్జెట్ కేటాయించి చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా విగ్రహం వరకు మహా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్,గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి,జనరల్ సెక్రటరీ మొలుగు రాజు మాట్లాడుతూ జమ్మికుంటలోని 25 ఎకరాల లో లేదర్ ఇండస్ట్రీని ప్రారంభించి మాస్టర్స్ అండ్ ఆర్టిజన్స్ కి ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని, లిడ్ క్యాప్ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని డిమాండ్ చేశారు.గచ్చిబౌలి లోని 43 ఎకరాల లో 18 ఆగస్టు 2025 నాడు గవర్నమెంట్ జీవో ఐ ఒ సీఎల్ పెట్రోల్ బంక్ లకు లీజు 3.21 ఎకరాలను 33 సంవత్సరాల లీజుకు ఇస్తున్నామని జీవో ఇచ్చారని అన్నారు. దీని వలన మాదిగల కు అన్యాయం జరుగుతుందని ,కాబట్టి 137 జీ ఓ ని వెంటనే రద్దు చేసి యునిట్ మాల్ 50 అంతస్తులలో మా 50శాతం వాటా కేటాయించాలనీ కోరారు. లీడ్ క్యాప్ ప్రస్తుత టి జి ఎల్ ఐ పీ సీ ని కార్పొరేషన్ గా పునరుద్ధరించి చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని,కార్పొరేషన్ కు 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి,మా మాదిగలకు కేటాయించిన లిడ్ క్యాప్ భూములలో మాదిగల అభివృద్ధి కోసం పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,ఆర్థిక అభివృద్ధి కోసం వెంటనే తెలంగాణ లో రెండు మెగా పార్కులను ప్రారంభించి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ కి, ఆర్టిజన్స్ కు నిరుద్యోగ మాదిగ యువతీ, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి, లిడ్ క్యాప్ భూముల కబ్జా లకు గురికాకుండా హైడ్రా తరహా చట్టం తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. ఆరెపల్లి రాజేందర్, డాక్టర్ రాజమౌళి సివిల్ సర్జన్, రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి,తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ మొలుగు రాజు, జనరల్ సెక్రటరీవైస్ ప్రెసిడెంట్స్ , హమీల్పూర్ రవీందర్, చిట్యాల మొగిలి, జన్నె కొండయ్య,ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు,జాయింట్ సెక్రటరీలు ఓం ప్రకాష్, మడిపల్లి రమేష్, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్, దేవర నోమ రాజు. గంగారం శ్యామ్, మిక్కీ టీం అధ్యక్షులు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు సత్తేంద్ర గారు సెక్రటరీ ప్రవీణ్, జమ్మికుంట మలుపు చర్మకారుల సొసైటీ అధ్యక్షులు రామంచ రాజారాం కరీంనగర్, కలవల శంకర్ మందమర్రి, కుమారస్వామి స్టేషన్ ఘన్పూర్, సైదులు, రమేష్ నల్గొండ జిల్లాల నుండి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ అండ్ ఆర్టిజన్స్ సరోజన, శారదా, విజయ తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డు కౌన్సిలర్ రేసులో అరికిల్ల స్రవంతి..



**-మీ ఆడబిడ్డగా ఆదరించండి మీ ఇంటి ఆడపడుచుగా అండగా ఉంటా...**

**జమ్మికుంట, జనవరి 18( మన వార్త ప్రతినిధి):**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు నుంచి తెలంగాణ జనసమితి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని పార్టీ రాష్ట్ర నాయకురాలు అరికిల్ల స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు.వార్డు ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే, 24వ వార్డు రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. కుల, మతాలకు అతీతంగా మహిళా అభ్యర్థిగా బరిలో నిలిచి, ప్రజల విశ్వాసంతో గెలిస్తే నిస్వార్థంగా ప్రజా సేవ చేయడమే నా లక్ష్యమని స్పష్టం చేశారు.24వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మహిళలు□యువత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధించి, నాయకురాలిగా కాదు, సేవకురాలిగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.పైసల ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా, నిజాయితీగా, పారదర్శకంగా ప్రజా సేవ చేయడానికే పూర్తి సమయం కేటాయిస్తానని ఈ సందర్భంగా అరికిల్ల స్రవంతి పేర్కొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు..



**కరీంనగర్,జనవరి 18( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలకు తప్పకుండా నామినేటెడ్ పదవులు దక్కుతాయని వారి శ్రమ కష్టం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడ్డ వారందరికీ తగిన న్యాయం చేస్తుందని అందుకు తాను ముందుండి అన్ని విధాలా సహకరిస్తానని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవులు దక్కేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు.ఆదివారం సాయంత్రం 29వ డివిజన్ కిసాన్ నగర్ లో కాంగ్రెస్ నాయకుడు తాండ్ర శంకర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. అనంతరం బస్తిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహిళలు ప్రజలు రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. 29వ డివిజన్ కిసాన్ నగర్ లో రాజేందర్రావు ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ సర్వే ఆధారంగా అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందని తెలిపారు. అన్నింటినీ పరిగణలోకి తీసుకొని టికెట్లను అందిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నిరంతరం శ్రమించిన జీడి రమేష్ కల్వల రామచందర్ మహేష్ లాంటి సీనియర్ నేతలకు నామినేటెడ్ పదవులు దక్కేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను ప్రమాణం చేసి ఈ విషయాన్ని మనస్ఫూర్తిగా చెబుతున్నానని తెలిపారు. అనేక ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతున్నారని వారి కష్టానికి ఫలితం కొద్ది రోజుల్లో దక్కనుందని ఉందని రాజేందర్రావు పేర్కొన్నారు. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వారిని ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలా బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరు కూడా నిరుత్సాహపడవద్దని కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ముందుండి కృషి చేయాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. బస్తి బాట కార్యక్రమానికి డివిజన్ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర శంకర్ బాబు, గసికంటి కుమారు జీడి రమేష్ గండి రాజేశ్వర్ గండి శ్యామ్ గండి గణేష్ కాసారపు కిరణ్ కుమార్, గోశిక శంకర్ సముద్రాల అజయ్ వడ్లూరి శ్రీనివాస్ వివిధ కుల సంఘాల నాయకులు, ఇతర నాయకులు, మహిళలు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి..



**–సీఐ లక్ష్మి నారాయణ...**

**ఇల్లందకుంట,జనవరి18( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రోడ్డు భద్రత మాస ఉత్సవంలో భాగంగా సిరిసెడు గ్రామంలో ఇల్లందకుంట పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.విన్నర్ గా సిరిసేడు టీం, రన్నర్ గా మర్రివానీపల్లి టీం లు గెలుపొందాయి.వారికి ట్రోఫీ మరియు ప్రైజ్ మనీ ని అందజేశారు.క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని సిఐ తెలిపారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా...



**జమ్మికుంట,జనవరి 18(మనవార్త)** జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు నుండి బరిలో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న పంతటి రవీందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమిత్తం తెలిసిన వ్యక్తిగా, ప్రజలతో నిత్యం మమేకమై ఉండే వ్యక్తిగా, నా పరిధిలో ఉన్నంతవరకు ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను అన్నారు .ప్రజల సమస్యలను కాగితాలకే పరిమితం చేయకుండా నేరుగా కాలనీల్లోకి వెళ్లి, ప్రజలతో మాట్లాడి వారి బాధలను విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నాను. మన ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉండకూడదనే సంకల్పంతో ప్రతి పనిని బాధ్యతగా నిర్వర్తిస్తానని మీకు హామీ ఇస్తున్నాను అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసి రావడం ఈ సేవా ప్రయాణానికి ఆశీర్వాదంగా భావిస్తున్నాను. ఇది కేవలం రాజకీయ అవకాశం కాదు, ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యతగా స్వీకరిస్తున్నాను. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే, మీరు నాపై పెట్టే నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ప్రధాన లక్ష్యం. ప్రజలకు చేరువయ్యేలా దగ్గరుండి పనిచేసే బాధ్యత గల పౌరుడిగా మీ ముందుకు వస్తున్నాను.ఈ నేపథ్యంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నేను పోటీలో ఉన్నాను. నాపై నమ్మకం ఉంచి, మీ విలువైన ఓటుతో గెలిపించి, అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్న పాలనకు మీ మద్దతు తెలపి,7వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్గా ఒక అవకాశం ఇవ్వండి అన్నారు.


## ఒడితల ప్రణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నాయకులు...



**హుజురాబాద్,జనవరి 18(మనవార్త)**హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నివాసం లో జమ్మికుంట మండలం కోరపెల్లి గ్రామానికి చెందిన పల్లె కుటుంబ సభ్యులు పల్లె లవ్ కుమార్ గౌడ్, విజయలక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల కోరపెల్లి గ్రామంలో 11వ వార్డు మెంబర్గా గెలుపొందిన పల్లె నిఖిల గౌడ్ ని ఒడితల ప్రణవ్ ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన నిఖిల గౌడ్ గ్రామ వార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.గ్రామ స్థాయి నాయకులు ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పని చేయడం అభినందనీయమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని ఒడితల ప్రణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ స్కీమ్‌కు గ్రీన్ సిగ్నల్..

## వినియోగదారులకు భారీ ఊరట..!




**న్యూఢిల్లీ 18 జనవరి :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుల హితాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్త ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్ అమల్లోకి రాగానే బ్యాంకులు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థల సేవల్లో లోపాల వల్ల వినియోగదారులకు కలిగే ఆర్థిక నష్టాలకు చెల్లించే గరిష్ఠ పరిహారాన్ని ఇప్పటివరకు ఉన్న 20 లక్షల నుంచి 30 లక్షలకు పెంచనుంది. దీంతో ఖాతాదారులకు మరింత భద్రత, న్యాయం లభించనుంది.కేవలం ఆర్థిక నష్టాలకే కాకుండా వినియోగదారులు ఎదుర్కొనే మానసిక వేదన, అనవసరంగా సమయం వృథా అయిన సందర్భాలకు కూడా ప్రత్యేక పరిహారాన్ని పెంచింది. ఇప్పటివరకు 1 లక్షగా ఉన్న ఈ మొత్తాన్ని ఇకపై 3 లక్షల వరకు అందించవచ్చని స్పష్టం చేసింది. దీని వల్ల సేవలలో నిర్లక్ష్యం జరిగితే బాధితులకు మెరుగైన నష్టపరిహారం దక్కే అవకాశం ఏర్పడింది.ఈ కొత్త నిబంధనలు జూలై 1 నుంచి అధికారికంగా అమల్లోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు అలాగే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలపై ఈ నియమాలు వర్తిస్తాయి. వినియోగదారులు తమ సమస్యలను సులభంగా నమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే ఇబ్బందులను ఈ వ్యవస్థ ద్వారా నమోదు చేస్తే అంబుడ్స్‌మన్ ద్వారా త్వరిత పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో సాధారణ ఖాతాదారులకు ఇది పెద్ద ఊరటగా మారనుంది.

## కోకాకోలా భారత బాట్లింగ్ యూనిట్ నుంచి భారీ ఐపీఓ..




**అట్లాంటా** ప్రపంచంలోనే అతిపెద్ద పానీయాల సంస్థ కోకాకోలా తన భారతీయ బాట్లింగ్ విభాగం హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ఐపీఓ ద్వారా సుమారు 9027 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లిస్టింగ్ పూర్తైతే కంపెనీ విలువ దాదాపు 90000 కోట్లకు చేరుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ ఐపీఓను 2026 వేసవిలో ప్రారంభించాలనే ప్రణాళిక ఉంది. అయితే వర్షాలు ఎక్కువగా కురిసి పానీయాల డిమాండ్ తగ్గితే దీనిని 2027కు వాయిదా వేసే అవకాశమూ ఉందని సమాచారం. ఈ ప్రక్రియ కోసం ప్రముఖ పెట్టుబడి సంస్థలను నియమించినట్లు తెలుస్తోంది.హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ భారత్‌లో కోకాకోలా, థమ్స్ అప్, స్ప్రైట్, మాజా, కిన్లీ, దసాని, జార్జియా కాఫీ, ష్వెప్స్ వంటి బ్రాండ్లను తయారు చేసి పంపిణీ చేస్తోంది. దేశంలో పానీయాల మార్కెట్‌లో ఈ సంస్థ కీలక స్థానాన్ని సంపాదించుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 15 తయారీ కేంద్రాలతో కార్యకలాపాలు సాగిస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో స్వతంత్ర బాట్లర్ల ద్వారా సరఫరా జరుగుతోంది.గత ఏడాది కోకాకోలా తన గ్లోబల్ వ్యూహంలో భాగంగా ఈ సంస్థలోని 40 శాతం వాటాను జుబిలెంట్ గ్రూప్‌కు 12500 కోట్లకు విక్రయించింది. బాట్లింగ్ కార్యకలాపాల నుంచి క్రమంగా దూరమై బ్రాండ్ అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, డిజిటల్ విస్తరణపై దృష్టి పెట్టాలన్నదే కంపెనీ లక్ష్యంగా తెలుస్తోంది. ఈ ఐపీఓ కూడా అదే వ్యూహంలో భాగమని విశ్లేషకులు చెబుతున్నారు.ఆర్థిక సంవత్సరం 25లో సంస్థ ఆదాయం 12751 కోట్లుగా నమోదైంది. ప్లాంట్లను ఇతర బాట్లర్లకు అప్పగించడం, అలాగే అన్‌సీజనల్ వర్షాల కారణంగా అమ్మకాలు తగ్గడం ఇందుకు కారణమని సంస్థ వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ భారత మార్కెట్‌పై కోకాకోలా విశ్వాసం కొనసాగుతుండటంతో ఈ భారీ ఐపీఓకు రంగం సిద్ధమైంది. ఈ లిస్టింగ్ విజయవంతమైతే భారత పానీయాల రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని అంచనా వేస్తున్నారు.

## అమెరికా మార్కెట్‌లో దక్షిణ కొరియా కార్ల దూకుడు..



**హైదరాబాద్** ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్లలో ఒకటైన అమెరికాలో దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థలు సంచలన విజయాన్ని నమోదు చేశాయి. హ్యుందయ్, కియా కంపెనీలు కలిసి ఆల్‌టైమ్ రికార్డు స్థాయి మార్కెట్ వాటాను సాధించి ఆటో రంగాన్ని ఆశ్చర్యపరిచాయి. టారిఫ్‌లు పెరిగినప్పటికీ అన్ని సవాళ్లను ఎదుర్కొంటూ 2025 సంవత్సరంలో ఈ రెండు కంపెనీలు కలిపి 11.3 శాతం మార్కెట్ వాటాను దక్కించుకోవడం విశేషంగా మారింది.మార్కెట్ పరిశోధనా సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం హ్యుందయ్ 9,84,017 వాహనాలను విక్రయించి 6.1 శాతం వాటాను సాధించగా, కియా 8,52,155 యూనిట్లతో 5.2 శాతం వాటాను సొంతం చేసుకుంది. దీంతో అమెరికా మార్కెట్‌లో ప్రముఖ ఆటో కంపెనీల తర్వాత నాలుగో స్థానంలో ఈ గ్రూప్ నిలిచింది. మొత్తం మార్కెట్ వృద్ధి 2.4 శాతం మాత్రమే ఉండగా, హ్యుందయ్, కియా అమ్మకాలు మాత్రం 7.5 శాతం పెరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గత ఏడాది హైబ్రిడ్ వాహనాల అమ్మకాలు ఏకంగా 48.8 శాతం పెరిగి 3,31,023 యూనిట్లకు చేరాయి. జార్జియా రాష్ట్రంలో మూడో తయారీ కేంద్రాన్ని పూర్తి చేయడంతో స్థానిక ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. టారిఫ్ భారం వినియోగదారులపై వేయకుండా కంపెనీలు స్వయంగా భరించడం వల్ల ధరలు స్థిరంగా ఉండి కొనుగోళ్లు పెరిగాయి. ఈ వ్యూహం కారణంగా దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వాహనాల ఎగుమతులు 4.2 శాతం తగ్గినప్పటికీ, స్థానిక తయారీ ద్వారా అమ్మకాలు మరింత బలపడ్డాయి. మొత్తంగా చూస్తే నాణ్యత, ఆధునిక సాంకేతికత, సరసమైన ధరలతో దక్షిణ కొరియా కార్లు అమెరికా మార్కెట్‌ను దాదాపు కైవసం చేసుకున్నాయన్న మాట వినిపిస్తోంది.

## తేరి వర్సెస్ మంకత్తా రీ విడుదల పోరుతో
### థియేటర్లు దద్దరిల్లనున్నాయా..!



**చెన్నై** తమిళ సినీ పరిశ్రమలో అగ్ర కథానాయకులైన విజయ్, అజిత్ కుమార్ అభిమానుల మధ్య పోటీ ఎప్పుడూ హాట్ టాపిక్‌గా మారుతుంది. ఇప్పుడు అదే పోటీ మరోసారి రీ విడుదల రూపంలో తెరపైకి వస్తోంది. విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం తేరి, అజిత్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన మంకత్తా ఒకే సమయంలో మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ పెరిగింది. విజయ్ రాజకీయ రంగ ప్రవేశంతో రూపొందుతున్న జన నాయకన్ చిత్రం సెన్సార్ వివాదాల కారణంగా వాయిదా పడటంతో అభిమానుల ఉత్సాహాన్ని నిలబెట్టేందుకు తేరి చిత్రాన్ని మళ్లీ విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. అదే సమయంలో అజిత్ అభిమానులను ఉత్సాహపరిచేలా మంకత్తా చిత్రాన్ని కూడా అదే తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో రెండు వర్గాల మధ్య పోటీ మరింత ఉధృతమైంది. తేరి చిత్రంలో విజయ్ పవర్ ఫుల్ పోలీస్ పాత్రలో ఆకట్టుకోగా మంకత్తాలో అజిత్ నెగటివ్ షేడ్ ఉన్న పాత్రతో ప్రేక్షకులను మెప్పించాడు. ఈ రెండు చిత్రాలు గతంలో బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించాయి. ఇప్పుడు రీ విడుదలతో మరోసారి థియేటర్ల వద్ద పాత రోజులను గుర్తు చేసే సంబరాలు కనిపించనున్నాయి. అభిమానులు ఇప్పటికే షోలకు ప్లాన్‌లు సిద్ధం చేసుకుంటూ సోషల్ మాధ్యమాల్లో పోస్టర్లు, నినాదాలతో హంగామా మొదలుపెట్టారు. ఎవరి సినిమా ఎక్కువ వసూళ్లు సాధిస్తుందో అన్న ఉత్కంఠతో తమిళనాడు అంతటా ఆసక్తి నెలకొంది. రీ విడుదల పోరు చివరకు ఎవరి ఆధిపత్యాన్ని చాటుతుందో చూడాలని సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ప్రపంచకప్ అవకాశం మిస్ అయిన బాధ



**ఇండోర్** భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న 2026 ట్వంటీ ట్వంటీ ప్రపంచకప్ జట్టులో తనకు చోటు దక్కకపోవడంపై భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ స్పందించాడు. ప్రపంచకప్‌లో ఆడటం ప్రతి క్రికెటర్‌కీ ఒక కల అని చెబుతూ, అవకాశం రాకపోవడం బాధ కలిగించిందని భావోద్వేగంగా వ్యాఖ్యానించాడు. అయినప్పటికీ ప్రస్తుత జట్టు చాలా బలంగా ఉందని, కప్‌ను గెలవాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపాడు. న్యూజిలాండ్‌తో మూడో వన్డే మ్యాచ్‌కు ముందు ఇండోర్‌లో మీడియాతో మాట్లాడిన సిరాజ్ మాట్లాడుతూ, గత ప్రపంచకప్‌లో తాను ఆడిన విషయాన్ని గుర్తు చేసుకున్నాడు. ఈసారి అవకాశం రాకపోయినా దేశం కోసం ఆడే అవకాశం లభించడం గర్వకారణమని పేర్కొన్నాడు. జట్టులో ఎంపికైన ఆటగాళ్లంతా మంచి ఫామ్‌లో ఉన్నారని, వారు అద్భుతంగా రాణించి ట్రోఫీని భారత్‌లోనే నిలబెట్టాలని ఆకాంక్షించాడు. ఫాస్ట్ బౌలర్లకు పనిభారం నిర్వహణ ఎంత ముఖ్యమో కూడా సిరాజ్ వివరించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయడంతో తనకు విశ్రాంతి ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించాడు. నిరంతరం మ్యాచ్‌లు ఆడుతున్నప్పుడు శరీరాన్ని తిరిగి శక్తివంతంగా తయారు చేసుకోవడం చాలా అవసరమని, అలా చేస్తేనే లయ, ఏకాగ్రత నిలబడుతాయని చెప్పాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ ప్రస్తుతం సమంగా కొనసాగుతోంది. నిర్ణయాత్మక మ్యాచ్ ఇండోర్‌లో జరగనుండగా, అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఫిబ్రవరి 7న ప్రారంభమయ్యే ప్రపంచకప్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సిరాజ్ చేసిన వ్యాఖ్యలు అభిమానులను భావోద్వేగానికి గురిచేస్తూ, జట్టు విజయానికి అందరూ ఒక్కటిగా నిలవాలన్న సందేశాన్ని ఇస్తున్నాయి.

## సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు..




**హైదరాబాద్** టాలీవుడ్‌లో ఈ తరం యువ హీరోల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నటుడు నవీన్ పోలిశెట్టి మరోసారి తన సత్తా చాటుతున్నాడు. స్టార్ హంగులకన్నా కథ బలం, వినోదమే అసలైన ఆయుధమని నిరూపిస్తూ ముందుకెళ్తున్న నవీన్, ప్రతి సినిమాతో ప్రేక్షకుల మనసుల్లో మరింత దగ్గరవుతున్నాడు. జాతి రత్నాలతో కామెడీ హీరోగా బలమైన ముద్ర వేసిన ఆయన, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టితో కుటుంబ ప్రేక్షకుల ఆదరణను కూడా సంపాదించుకున్నారు. ఇప్పుడు సంక్రాంతి కానుకగా విడుదలైన అనగనగా ఒక రాజుతో మరోసారి తన మార్క్ వినోదం ఏంటో చూపించాడు. జనవరి 14న విడుదలైన ఈ చిత్రం మొదటి షో నుంచే సానుకూల స్పందన తెచ్చుకుంది. క్లీన్ కామెడీతో నవ్వులు పూయిస్తూ, చివర్లో భావోద్వేగాలకు చోటిచ్చిన కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఇదే అసలైన పండగ సినిమా అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులు సంతృప్తిగా బయటకు రావడం ఈ సినిమాకు పెద్ద బలంగా మారింది. కొత్త దర్శకుడు మారి కథను ఎక్కడా లాగకుండా సరైన వేగంతో తెరకెక్కించాడని సినీ వర్గాలు అభినందిస్తున్నాయి. టికెట్ ఆదాయంలో ఈ చిత్రం దూకుడు కొనసాగుతోంది. విడుదలైన తొలి రోజే సుమారు 22 కోట్ల రూపాయల వసూళ్లు సాధించి గట్టి ఆరంభం చేసింది. మూడు రోజుల్లోనే 61 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సంచలనం సృష్టించింది. రోజుకు సగటున 20 కోట్లకు పైగా ఆదాయం రావడంతో సంక్రాంతి సెలవుల్లో థియేటర్లలో హౌస్ ఫుల్ సందడి కనిపిస్తోంది. ఇదే ఊపు కొనసాగితే సెలవులు ముగిసేలోపు 100 కోట్ల క్లబ్‌లోకి చేరడం ఖాయమని వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లోనూ ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో థియేటర్లలో భారీ ఆక్యుపెన్సీతో షోలు నడుస్తున్నాయి. వరుసగా మూడు చిత్రాలు విదేశీ మార్కెట్లోనూ మంచి వసూళ్లు సాధించడంతో నవీన్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి నటనతో పాటు ఆకర్షణతో ప్రేక్షకులను మెప్పించింది. నవీన్‌తో ఆమె కెమిస్ట్రీ కథకు అదనపు బలం ఇచ్చింది. మిక్కీ జె మేయర్ సంగీతం సినిమాకు ప్రాణంగా మారగా పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను కథలో ముంచేశాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలపై రూపొందిన ఈ చిత్రం నిర్మాణ విలువల పరంగానూ మంచి మార్కులు కొట్టేసింది. మొత్తంగా కటౌట్ కంటే కంటెంట్‌నే గెలిపిస్తుందని మరోసారి అనగనగా ఒక రాజు నిరూపిస్తోంది.

## వరల్డ్ కప్‌కు ఇటలీ అర్హత సౌతాఫ్రికా మాజీ ఆటగాడికి జట్టులో చోటు..!



**రోమ్** భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ప్రపంచకప్ 2026కు ఇటలీ తొలిసారి అర్హత సాధించింది. ఈ టోర్నీ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఇటలీ క్రికెట్ ప్రకటించింది. ఈ జట్టుకు సీనియర్ ఆటగాడు వేన్ మాడ్సెన్ సారథ్యం వహించనున్నాడు. అయితే జట్టు ఎంపికలో ఓ ఆసక్తికర నిర్ణయం చోటు చేసుకుంది. గతంలో దక్షిణాఫ్రికా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జేజే స్మట్స్ ఇటలీ జట్టులో చోటు దక్కించుకున్నాడు. 37 ఏళ్ల స్మట్స్ 2017 నుంచి 2021 మధ్య కాలంలో దక్షిణాఫ్రికా తరఫున 6 వన్డేలు, 13 అంతర్జాతీయ ఇరవై ఓవర్ల మ్యాచ్‌లు ఆడాడు. కుడిచేతి ఓపెనింగ్ బ్యాటర్‌గా, నెమ్మదిగా ఎడమచేతి స్పిన్ బౌలర్‌గా రాణించిన అతడు ప్రస్తుతం దక్షిణాఫ్రికా లీగ్‌లో దర్బన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇటలీ యువతిని వివాహం చేసుకోవడంతో అతడికి ఇటలీ పౌరసత్వం లభించింది. కెప్టెన్ వేన్ మాడ్సెన్ గతంలో ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాలో క్లబ్ క్రికెట్ ఆడాడు. అతడు 2023లో ఇటలీ తరఫున 4 అంతర్జాతీయ ఇరవై ఓవర్ల మ్యాచ్‌లు ఆడాడు. కెరీర్‌లో 253 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, 117 లిస్ట్ ఏ మ్యాచ్‌లు ఆడిన అనుభవం అతడికి ఉంది. ప్రపంచకప్‌లో ఇటలీ గ్రూప్ 3లో ఉంది. ఈ గ్రూప్‌లో ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్ జట్లు కూడా ఉన్నాయి. ఇటలీ జట్టు ఫిబ్రవరి 9న బంగ్లాదేశ్‌తో కోల్‌కతా వేదికగా తొలి మ్యాచ్ ఆడనుంది. అనంతరం ఫిబ్రవరి 12న ముంబైలో నేపాల్‌తో తలపడుతుంది. ఇటలీ జట్టులో వేన్ మాడ్సెన్, మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మానెంటి, జస్ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా ఉన్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com